ఎమ్మెల్యే రాజాసింగ్‌కు
బెదిరింపులు

అబిడ్స్, జనవరి 16 : గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్‌కు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఈ నెల 14వ తేదీన వరుసగా గుర్తు తెలియని దుండగులు ఫోన్‌చేసి.. బెదిరింపులకు పాల్పడటంతో పాటు శ్రీరామ నవమి శోభాయాత్ర నిర్వహిస్తే కాల్చి చంపేస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 15న సంక్రాంతి రోజు.. తిరిగి 16వ తేదీన కూడా ఆయనకు వరుసగా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్ చేశారు. శ్రీరామ నవమి శోభాయాత్ర నిర్వహించరాదని హెచ్చరించారు. ఒకవేళ శోభాయాత్ర నిర్వహిస్తే కాల్చి చంపేస్తామని హెచ్చరించారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి కూడా తాను ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ఉన్నానని చెప్పాడు. ఈ విషయమై రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం సమర్పించారు. ఫోన్ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్యే టి.రాజాసింగ్‌ను తరచూ బెదిరిస్తున్న అగంతకులను గుర్తించి, కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

వాచ్‌మన్ హత్య

మణికొండ, జనవరి 16: కొంతకాలంగా ఓ తాపీ మేస్త్రీ ఇనుప రాడ్లను దొంగచాటున విక్రయిస్తుండగా.. అది చూసిన వాచ్‌మన్‌ను హత్య చేసిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. నార్సింగి ఏసీపీ లక్ష్మీనారాయణ కథనం ప్రకారం.. మంచిరేవుల గ్రామంలో ఓ ఇంటి నిర్మాణం జరుగుతోంది. అక్కడ వాచ్‌మన్‌గా జంగయ్య(55) పని చేస్తున్నాడు. అదే ఇంటి నిర్మాణానికి అర్జున్ తాపీ మేస్త్రీగా పని చేస్తున్నాడు. గత కొన్నాళ్లుగా ఇంటి యజమానికి తెలియకుండా నిర్మాణానికి వినియోగిస్తున్న స్టీల్‌ను తాపీమేస్త్రీ అర్జున్ అమ్ముకుంటున్నాడు. ఈ విషయాన్ని వాచ్‌మన్ గమనించాడు. ఈ విషయాన్ని యజమానికి చెప్పవద్దని అర్జున్ వాచ్‌మన్‌కు తెలిపాడు. జరుగుతున్న దొంగతనం విషయాన్ని వాచ్‌మన్ ఇంటి యజమానికి తెలిపాడు. దీంతో యజమాని మేస్త్రీ అర్జున్‌కు ఫోన్ చేసి హెచ్చరించాడు. ఇదిలా ఉండగా.. సంక్రాంతి పండుగ కావడంతో తప్పతాగిన మేస్త్రీ అర్జున్, వాచ్‌మన్ జంగయ్య మధ్య సోమవారం రాత్రి పెద్దఎత్తున గొడవ జరిగింది. అప్పటికే కోపంతో ఉన్న మేస్త్రీ అర్జున్... నాపైనే యజమానికి ఫిర్యాదు చేస్తావా.. అంటూ మద్యం మత్తులో పదునైన ఆయుధంతో వాచ్‌మచ్ తలపై దాడి చేశాడు. దీంతో వాచ్‌మన్ జంగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానికులు 100కు కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. రక్తం మడుగులో పడి ఉన్న జంగయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టామని ఏసీపీ తెలిపారు. ఇంటి యజమాని, వాచ్‌మచ్, కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు అర్జున్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దుండిగల్‌లో గుర్తు తెలియని మృతదేహం

దుండిగల్, జనవరి 16: దుండిగల్ పీఎస్ పరిధిలో లభించిన ఓ యువకుడి మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. బాలానగర్– గండిమైసమ్మ రోడ్డులోని మయూరి టైల్స్ కంపెనీ వద్ద రోడ్డు పక్కన గుర్తు తెలియని ఓ యువకుడి మృతదేహం పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించి.. పోలీసులకు సమాచారమిచ్చారు. ఇన్‌స్పెక్టర్ శంకరయ్య, ఎస్ఐ శంకర్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 25–30 ఏండ్లు ఉంటుంది. మృతుడి ఒంటిపై ఉన్న గాయాల ఆధారంగా అతడు రోడ్డు దాటుతుండగా ఏదైనా వాహనం ఢీకొట్టి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, తలకు కూడా బలమైన గాయాలు ఉండటంతో ఎవరైనా హత్య చేశారా..? అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఒంటిపై తెలుపు రంగు చెక్స్ షర్టు, యాష్ కలర్ ప్యాంటుతో పాటు నేవీ బ్లూ కలర్ స్వెటర్ ఉన్నది. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిస్తే పోలీసులను సంప్రదించాలని దుండిగల్ పోలీసులు తెలిపారు.

అప్రమత్తంగా వ్యవహరించి ఉంటే..
జవాను ప్రాణం పోయేదా?

ఆర్మీ జవాన్ మృతితో
చైనా మాంజాల విక్రయాలపై పెరిగిన తనిఖీలు
40కి పైగా కేసులు నమోదు

సిటీబ్యూరో, జనవరి 16 (నమస్తే తెలంగాణ): చైనా మాంజాతో ప్రాణాలు పోతాయని తెలుసు. అయినా పోలీసులు ముందస్తు తనిఖీలు విస్తృతంగా చేయకపోవడంతో ఒక ఆర్మీ జవాన్ ప్రాణం పోయింది. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఆది, సోమ వారాల్లో నగరంలో చైనా మాంజాలపై ఫోకస్ పెట్టారు. చైనా మాంజాలు విక్రయిస్తున్న 40 మందికిపైగా వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోనే 18 కేసులు నమోదయ్యాయి. చైనా మాంజా హైదరాబాద్‌కు ఎక్కడి నుంచి వస్తున్నదనే అంశంపై ఆరా తీశారు. ఢిల్లీ, యూపీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నట్లు గుర్తించిన నగర పోలీసులు.. ఓ ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి ప్రధాన విక్రయదారులను పట్టుకోవడంపై దృష్టి పెట్టారు. ఇందుకోసం హైదరాబాద్ పోలీసు ఉన్నతాధికారులు, ఆయా రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇదంతా ఒక ఆర్మీ జవాన్ ప్రాణం పోయిన తరువాత వేగంగా హైదరాబాద్ పోలీసులు తీసుకున్న చర్యలు కావడం గమనార్హం. సంక్రాంతి పండుగ అంటేనే పతంగుల పండుగ. ఈ పండుగ వస్తుందంటే చైనా మాంజాల విక్రయాలు నగరంలో జోరుగా సాగుతుంటాయి. చైనా మాంజా విక్రయాలను కట్టడి చేయడంపై ఈ ఏడాది పోలీసు అధికారులు అంతగా ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో మూడు కమిషనరేట్ల పరిధిలో చైనా మాంజాను ఎక్కువ సంఖ్యలో ఉపయోగించారు. విచ్చలవిడిగా చైనా మాంజా విక్రయాలు జరగడంతో లంగర్‌హౌస్‌లో ఓ ఆర్మీ జవాన్ మెడకు చైనా మాంజా చుట్టుకొని మృత్యువాత పడ్డాడు.

అదే నిర్లక్ష్యం..!

క్షేత్ర స్థాయిలో పోలీసుల్లో నిర్లక్ష్యం రోజు రోజుకూ పెరుగుతున్నది. మనుషులు అదృశ్యమైనట్లు ఫిర్యాదులు చేసినా.. కొందరు ఎస్‌హెచ్‌ఓలు పట్టించుకోవడం లేదు. ప్రాణాలు పోయిన తరువాత ఉన్నతాధికారులకు ఆ విషయం తెలిస్తేనే స్పందిస్తున్న ఘటనలు ఉన్నాయి. అలాగే.. చైనా మాంజాల విక్రయంపై కూడా నిఘా కొరవడింది. క్షేత్ర స్థాయిలో పోలీసుల తనిఖీలు కూడా అంతంత మాత్రమే జరిగాయి. దీంతో ఈ ఏడాది ఎక్కడ చూసినా చైనా మాంజాలు కనిపిస్తున్నాయని నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడు ఎక్కడో ఓ చోట చైనా మాంజాతో జంతువులు, పక్షులతో పాటు మనుషుల ప్రాణాలు సైతం పోతున్నాయి. అయినా.. పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో జరగాల్సిన నష్టం జరుగుతూనే ఉన్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో శనివారం రాత్రి ఆర్మీ జవాన్ చైనా మాంజాతో ప్రమాదానికి గురై.. ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆదివారం సాయంత్రం నగర పోలీసులు అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. ఇదే తనిఖీలు సంక్రాంతి పండుగకు వారంరోజుల ముందు నుంచే చేపట్టినట్లయితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని నగర వాసులు పేర్కొన్నారు.

ఆఫ్టర్ -9 పబ్ సిబ్బందిపై కేసు

బంజారాహిల్స్, జనవరి 16: స్నేహితుడి జన్మదిన వేడుకలను జరుపుకొనేందుకు పబ్‌కు వచ్చిన యువకులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడటంతోపాటు కత్తితో చంపేందుకు యత్నించిన బౌన్సర్లతో పాటు పబ్ సిబ్బందిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బహదూర్‌పుర సమీపంలోని కిషన్‌బాగ్‌కు చెందిన షేక్ నవీద్(24), మరో ఐదుగురు స్నేహితులతో కలిసి సోమవారం రాత్రి బంజారాహిల్స్ రోడ్ నం.14లోని ఆఫ్టర్–9 పబ్‌కు వచ్చారు. వారిలో అజర్ అనే యువకుడి పుట్టిన రోజు కావడంతో రాత్రి 11 గంటల సమయంలో అతడి ఫొటోను డిస్‌ప్లే చేసి.. మ్యూజిక్ ప్లే చేయాలని నవీద్ తదితరులు పబ్‌లోని డీజే ఆపరేటర్లను కోరారు. అయితే, వారు పట్టించుకోకపోవడంతో పాటు దుర్భాషలాడారు. దీంతో నవీద్‌తో పాటు ఇతర స్నేహితులు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకున్నది. దాంతో లోనికి వచ్చిన బౌన్సర్లు నవీద్‌తో పాటు ఇతర స్నేహితులను బయటకు గెంటేశారు. పబ్ బయటకు వచ్చిన తర్వాత గొడవ ముదరడంతో పారిపోయేందుకు యత్నిస్తున్న నవీద్‌ను, ఇతరులను వెంటపడి చితకబాదారు. డీజే ఆపరేటర్ కత్తితో దాడికి పాల్పడటంతో నవీద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడిని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. అతడి ఫిర్యాదు మేరకు ఆఫ్టర్ 9 పబ్ బౌన్సర్లు, డీజే ఆపరేటర్లపై ఐపీసీ 307, 324 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భర్త తిట్టాడని.. భార్య ఆత్మహత్య

సైదాబాద్, జనవరి 16 : పొద్దస్తమానం మొబైల్ ఫోన్, టీవీ చూడవద్దని భర్త మందలించడంతో భార్య మనస్తాపంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ కథనం ప్రకారం.. సైదాబాద్ రెడ్డి బస్తీలో ఉంటున్న మునావర్, లైలీబేగం దంపతులు. వీరికి ఇద్దరు సంతానం. మునావర్ ఆటో డ్రైవర్. ఇంట్లోనే ఉంటున్న అతడి భార్య ఎలాంటి పనులు చేయకుండా మొబైల్ ఫోన్, టీవీ ఎక్కువగా చూస్తుండటంతో భర్త మందలించాడు. దీంతో వీరిద్దరూ గొడవపడ్డారు. ఆమె మనస్తాపం చెంది.. భర్త ఇంటి నుంచి ఆటో తీసుకొని వెళ్లగానే, ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. చిన్నారులకు ఏమీ అర్థం కాకపోవడంతో తల్లిని పిలిచినా.. మాట్లాడినా పలుకకపోవడంతో.. ఇంటి సమీపంలోని ఆటోస్టాండ్‌లో ఉన్న తండ్రితో చెప్పారు. ఈ ఆత్మహత్యపై స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సైదాబాద్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం
★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775.
NT-319218

BORE WELLS
★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్రః శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999.
NT-313874

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్
★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం।। గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898.
NT-319236

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-319663

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-319651

OLD AGE HOME
★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం।। వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్రః 9949520296, 7981467036, 9700006699.
NT-319227

INVESTMENT
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899.
NT-319186

LIC AGENCY
★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తిగల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిల్డ్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్రః ఎ.వి.సుబ్బారావు: 9703606699.
NT-319310

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786.
NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ।।గ।। కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666.
NT-108

★బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్రః 7799893899.
NT-319177

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567.
NT-313196

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and పరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open plots కలవు and Shadnagar, Medchal, Chegunta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442.
NT-320379

★మేడిపల్లి పుల్ డెవలప్ కాలనీలో 320 గజాల ఈస్ట్ ఫేస్ ప్లాట్, 30, 40 ఫీట్ రోడ్లతో సేల్‌కు. నో బ్రోకర్స్. Ph: 7989823219.
NT-319661

FLAT FOR SALE
★న్యూ ఇయర్ ఆఫర్... E-Bike ఫ్రీ, 1&2 BHK Flats 2 లక్షలతో బుకింగ్ చేసేవారికి మాత్రమే. యాదాద్రి టెంపుల్ దగ్గర, కమర్షియల్, లగ్జరీ సూట్ రూమ్స్, బ్యాంక్ లోన్ & EMI, Ph: 7095344396.
NT-313190

TO-LET
★అబిడ్స్ చిరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ వంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000.
NT-319405

WANTED
jobs Apply Now!
★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్రః 9666554948.
NT-313197

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం।। to 40 సం।। Cont: 9912626799.
NT-319244

★Rose అనే స్వచ్ఛంద సంస్థలో TI ప్రాజెక్టులో పని చేయుటకు M&E CUM అకౌంటెంట్ కమ్ డాటా ఎంట్రీ కావలెను. శాలరీ: 16,000/-, Qly: B.Com. with కంప్యూటర్ నాలెడ్జ్. ఆసక్తి కలవారు సంప్రః 9291478045.
NT-313873

CHANGE OF NAME
★I, AJAY DASARY, S/o. Sri D.Yalamandaiah, Age: 53 Yrs., Occ: Private Employee, R/o. H.No. 1531, MIG, BHEL, Serilingampally, Gachibowli, Hyderabad, TS-500 032, have state that in My SSC Memo My Name was mentioned as DASARY AJAY BABU, but My Name is AJAY DASARY as per My Aadhar Card. So that both Names are belongs to me and same.
NT-311006

★రాజేంద్ర గోయంక యొక్క కుమారుడినైన నేను నా పేరుని క్షితిజ్ నుంచి క్షితిజ్ రాజేంద్ర గోయంక అనే పేరుకి మార్చుతున్నాను.
NT-311005

★I, VIGNATHA GOUD BATHULA, D/o. Sai Srinivas Goud Bathula, SHARADA GOUD BATHULA (Mother), Degree, shall henceforth be known as VIGNATHA GOUD SHAKKARA, D/o. Srinivas goud Shakkara, SHARADA BATHULA (Mother) for the purpose of correction of wrong entries occurred in School Records due to parental mistake.
NT-311005

★I, SHREEKANYA SAGAR DASARI, W/o. Naveen Vaddepalli, R/o. 1-56/dc/a/509, Flat No. 509, 5th Floor, A-Block, Madeenaguda, KV Rangareddy-500 049 have Changed My Name to SHREEKANYA VADDEPALLI for all purposes.
NT-9891

★I, CHITTINEDI BHARATHI, W/o. Durga Prasad Kanamaluru, R/o. H.No. 1-1-5, Jawahar Nagar, RTC X Roads, Musheerabad, Hyd-20, Telangana, that I have Changed My Name to KANAMALURU BHARATHI for all future purposes.
NT-319340

★I, LINGA REDDDDY KANDHI, S/o. K.Malla Reddy, R/o. H.No. 5-56, Jyothi Nagar, Yellambai, Koyalagudem, Choutuppal (M), Yadadri-Bhongiri, T.S-508 252. Hence Changed My Name as 'KANDI LINGA REDDY'.
NT-319339

★I, MALLAIAH KANDHI, S/o. Lachi Reddy, R/o. H.No. 5-56, Jyothi Nagar, Yellambai, Koyalagudem, Choutuppal (M), Yadadri-Bhongiri, T.S-508 252. Hence Changed My Name as 'KANDI MALLA REDDY'.
NT-319339

CHANGE OF NAME
★I, ABDUL RAHMAN, S/o. Mohammed Abdul Ghani, R/o. H.No. 14-1-121/6/6, Aziz Nagar, Allapur, Borabanda, Hyderabad, Medchal, T.S-500 018. In My Passport bearing No. F8613335, My Name mentioned as MOHAMMED ABDUL RAHMAN. Correct Name is ABDUL RAHMAN.
NT-313979

★I, MULAGALA LALITA, W/o. Mulagala Venkata Sesha Giridhar, R/o. Flat No. 503, Avantika Tulip, Matrushri Nagar, Hyderabad have Changed My Name to PANNALA LALITHA for all purposes.
NT-9886

★I, SARADA GUTTHA, D/o. Venkataramanappa, R/o. Plot 39, Srirangapuram Colony, Miyapur, Hyderabad have Changed My Name to SARADA PATTIPATI for all purposes.
NT-9881

LOST
★I, KETHAVATH HARILAL, S/o. Ramana, H.No. 7-32, Subash Nagar, Shapur Nagar, IDA Jeedimetla, Medchal-Malkajgiri Dist. Lost My Original Sale Deed Document No. 42359/2019, Dated 30-08-2019 on 08-01-2024 travelling by Auto at shapur Nagar missing. If anybody found, Call Ph: 98496 84155.
NT-96210

★I, ORSU YAKAIAH, Son of Mallaiah, R/o. H.No. 13-86/1, Gadda, Wardhannapet, Warangal-506 313, T.S., Cell No. 9949297464, has Lost My Sale Deed Document No. 1524 of 2015, Registered at Joint Sub-Registrar, Warangal Fort, which was Lost in Begum Bazar under Begum Bazar Police Station Limits, Hyderabad. If anybody has found the same, may kindly be deliver on the above said address or Contact to Cell No. 9949297464 for delivery of Document.
NT-319414

★I, HEMA PRIYA POTHUMARTHI, D/o. Satyanarayana Pothumarthi, Age: 22 y. I have Lost My Passport No. T9926338. If any found, please: 9440151315.
NT-311007

★I, SAILAJA LINGAMALLU YERRA, D/o. Ramesh Veera Lingamallu, R/o. H.No. D-504, P.No. 3, SY.No. 83/1, Raidurgam. I was going to Dinner of Road Gachibowli, Hyderabad, I missing/lost My US Passport with bearing No. 553669255. If anyone found, pls. Contact me: +1 (954) 715-9436.
NT-319664

★I, SEETHARAMAIAH YERRA, S/o. Rajeswara Rao, R/o. H.No. D-504, P.No. 3, SY.No. 83/1, Raidurgam. I was going to Dinner of Road Gachibowli, Hyderabad, I missing/lost My US Passport with bearing No. 663655167. If anyone found, pls. Contact me: +1 (954) 899-4261.
NT-319664

★I, SHOWRAMMA MALLAVARAPU, D/o. Jojaiah Mallavarapu, R/o. Sy.No. 23/A, 25/2, St. Anns High School, Petbasheerabad, Cyberabad-Medchal-067. That while travelling from Osmania University to Tarnaka, I Lost My Original Passport bearing No. N5264442. If found, pls. Contact me: 8639383921.
NT-319662

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
ఎర్రమంజిల్ : 9182777202 | అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, వనస్థలిపురం : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పెండింగ్ చలాన్స్ క్లియరెన్స్‌పై పోలీస్ దృష్టి

డిస్కౌంట్ ఆఫర్‌పై వాహనదారుల్లో అవగాహన

సిటీబ్యూరో, జనవరి 16 (నమస్తే తెలంగాణ): పెండింగ్ చలాన్లు డిస్కౌంట్‌తో క్లియర్ చేసుకునేందుకు మరో 15 రోజుల సమయం ఉన్నది. ఈసారి పూర్తిస్థాయిలో పెండెన్సీ క్లియర్ చేసేలా పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. తొలుత ఈ నెల 10వ తేదీ వరకు డిస్కౌంట్‌తో అవకాశాన్ని కల్పించారు. వాహనదారుల నుంచి ఎక్కువ స్పందన రావడం, సర్వర్లు మొరాయించడంతో చాలా మందికి ఈ చలాన్ వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. దీంతో ఈ నెల 31వ తేదీ వరకు డిస్కౌంట్‌తో తమ పెండింగ్ చలాన్లు క్లియర్ చేసుకునే అవకాశం కల్పించారు. గత ప్రభుత్వం కూడా పెండింగ్ చలాన్ల క్లియరెన్స్‌కు అవకాశం ఇచ్చింది. అప్పుడు కూడా విశేష స్పందన వచ్చింది. తాజాగా జరుగుతున్న డిస్కౌంట్ మేళాలో ఇప్పటి వరకు 45 నుంచి 50 శాతం వరకు చలాన్లు క్లియర్ అయ్యాయి. మిగతా వాటిలో కనీసం 30 శాతం వరకు మొండి బకాయిలు ఉండే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలోనే పెండింగ్ చలాన్లపై దృష్టి పెట్టిన పోలీసులు.. వాహనదారుల్లో మరింత అవగాహన తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా వాహనాలను ఆపి.. ఆయా వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను పరిశీలించి డిస్కౌంట్‌తో క్లియర్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

బ్రాహ్మణపల్లి వద్ద మృతదేహం..

ఆదిబట్ల, జనవరి 16: ఓ వ్యక్తిని ఎక్కడో హత్య చేసి.. ఆ మృతదేహాన్ని గోనే సంచిలో చుట్టి.. ఔటర్ రింగురోడ్డు పైనుంచి ఆ మూటను బ్రాహ్మణపల్లి సమీపంలో పడేసిన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఆదిబట్ల ఎస్ఐ కృష్ణయ్య కథనం ప్రకారం.. బ్రాహ్మణపల్లి సమీపంలోని ఔటర్ రింగు రోడ్డు పక్కనే ఓ గోనే సంచి నుంచి దుర్వాసన వస్తున్న దని కొంత మంది స్థానికులు పోలీసులకు సమాచార మిచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ఆ మూటను విప్పిచూడగా.. అందులో కుళ్లిపోయిన ఓ మృతదేహం ఉన్నది. మృతుడి వయస్సు 35 నుంచి 40 ఏండ్లు ఉంటుంది. మెడలో ఓ గోల్డ్ కలర్ చైన్, చేతికి సిల్వర్ కలర్ కడెం, కాలు, నడుము భాగంలో నల్లటి దారం, వంటిపై షాట్, టీ షర్ట్ ధరించి ఉన్నాడు. హంతకులు మృతుడి కాళ్లు, చేతులను తాళ్లతో కట్టేసి, నోటికి ప్లాస్టర్ వేశారు. మృతుడి వివరాలు తెలిస్తే ఆదిబట్ల పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

నిన్న తప్పిపోయాడు.. నేడు శవమై కనిపించాడు

ప్రిన్స్

కాప్రా, జనవరి 16: చర్లపల్లిలో అదృశ్యమైన బాలుడు శవమై కనిపించాడు. ఈ ఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన ప్రదీప్, రునా దంపతులు. వీరి కుమారుడు ప్రిన్స్ (8). కొన్నాళ్ల కిందట బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి చర్లపల్లిలో ఉంటున్నారు. ప్రిన్స్ సోమవారం అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా.. మంగళవారం ఆ బాలుడు శవమై కనిపించాడు. చర్లపల్లి నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే మార్గంలో బాలుడు మృతదేహం కనిపించింది. బాలుడి ముఖం, శరీరంపై పలు చోట్ల గాయాలున్నాయి. బాలుడి మృతికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించి..
ఆదర్శంగా నిలుద్దాం..!

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో జేటీసీ సూచన

సిటీబ్యూరో, జనవరి 16 (నమస్తే తెలంగాణ): ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి.. ఆదర్శంగా నిలవాలని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ.రమేశ్ పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని ఆయన హెచ్చరించారు. ప్రతీ ఏడాది రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది మరణిస్తున్నారన్నారు. 'జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు–2024' సందర్భంగా ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ ప్రధాన కార్యాలయంలో మంగళవారం సుమారు 200 మందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేటీసీ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. 'ముందుగా బయలుదేరు.. క్షేమంగా గమ్యాన్ని చేరు'.. అనే నినాదాన్ని వాహనదారులు దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. మన భద్రత మన చేతుల్లోనే ఉంటుందని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు ఎల్. రామచందర్, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ఎంవీఐలు, ఏ